మటన్ ధమ్ బిర్యానీ మా ప్రత్యేకత
Cell:9966002727
భాషా భాయ్ మిని ఫ్యామిలీ రెస్టారెంట్
వెజ్ & నాన్ వెజ్
Quality & Taste Guaranteed
- బిర్యానీస్
- పులావ్స్
- కర్రీస్
- చైనీస్
- ఇండియన్
- తందూరి
Shop No: 7 Police Ground Complex
Lakshmi Talkies Centre Machilipatnam

APTEL/2015/65279

V న్యూస్

మన ఊరు - మన వార్తలు
తెలుగు దినపత్రిక

e-mail : vnewsmachilipatnam@gmail.com
e-mail : vnewsindia@gmail.com

Postal Reg.No. MPM/L22/VNEWS/22-24

AUTO CAR SPLASH
SRI VENKATA VIJAYA
WE WASH GENTLY, WE ALIGN QUICKLY
మార్కెట్ యార్డ్ గేటు ఎదురుగా, మాచవరం, మచిలీపట్నం.
We Do 3D Wheel Alignment, High Speed Car Foam Wash
WHEEL ALIGNMENT, WHEEL BALANCING & TYRE CHANGING
CAR FULL BODY WASH
WHEEL ALIGNMENT
పండుగలు మరియు ఆదివారములు పని చేయబడును
Prop : AVVN. Krishna Bandaru
Cell : 9032128666
6305677935

సంపుటి :9 సంచిక : 209 మచిలీపట్నం, విజయవాడ, కాకినాడ, గుంటూరు, ఖమ్మం, వైఎస్ఆర్ కడప, ఒంగోలు, పొట్టి శ్రీరాములు నెల్లూరు 04-01-2023 బుధవారం పేజీలు :4 వెల : రూ.3/-

శ్రీ కామాక్షి రత్నాంబరేశ్వర స్వామి వారి దేవస్థానము
దేవి సెంటర్(మార్కెట్ సెంటర్), చిలకలపూడి, మచిలీపట్నం-2
ది.3-2-2023 నుండి ది.05-2-2023 వరకు
ధ్వజస్తంభము, పాలరాతి శ్రీ సాయిబాబా గారి విగ్రహం, 9 జంట నాగేంద్రస్వామి విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమాలు జరుగును
5వేలకు పైగా ఇచ్చే దాతలపేర్లు శిలాఫలకంపై చెక్కి దేవస్థానంలో ఏర్పాటు చేయబడును
మరిన్ని వివరములకు సంప్రదించవల్సిన ఫోన్ నెంబర్లు :
సారేపల్లి వీరబ్రహ్మం(చిరంజీవి) Cell: 9052036575
కడకుదిటి తుకారం Cell:9291238885
మానేపల్లి దుర్గారావు Cell:9248095360

సరికొత్త రుచులతో..
9908844425
రామానాయుడుపేటలో కుల్ఫీహౌస్
KULFI HOUSE
PREMIUM KULFI
ONLINE delivery
we Undertake
Party Orders
Marraige Orders
రామానాయుడుపేట, పేర్నినాని ఇంటి దగ్గర, మచిలీపట్నం

అన్ని రకముల బంగారు ఆభరణముల పై
తరుగు 6% మాత్రమే
సంక్రాంతి ఫెస్టివ్ కలెక్షన్స్
JAN 2nd -21st
ఎటువంటి మజూరి లేదు
రాళ్ళపై ధర లేదు
HYDER JEWELLERS
హైదర్ జ్యూయలర్స్
విజయవాడ రోడ్, మచిలీపట్నం. ఫోన్ : 96660 37777.

రూ. 2,750 నుంచి పదివేల రూపాయల దాకా పెన్షన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీనే : సీఎం జగన్

రాజమహేంద్రవరం : పింఛన్లు పెంచుకుంటూ పోతామన్న హామీని మీ బిడ్డగా నిలబెట్టుకున్నానని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. రాజమండ్రిలో పింఛన్ లబ్ధిదారులతో ముఖాముఖి కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్‌లో బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు.

పింఛన్లు కేవలం వృద్ధులకు మాత్రమే కాదు.. రకరకాల సమస్యలతో బాధపడుతున్న అర్హులైన వాళ్లందరికీ అందుతున్నాయి. ప్రభుత్వం తరపున పేదలకు అందిస్తున్న ఆ పెన్షన్ సాయం దేశంలో ఎక్కడా ఈ స్థాయిలో అందడం లేదని, అది మీ బిడ్డ పరిపాలనలోనే జరుగుతోందని సీఎం జగన్ సగర్వంగా ప్రకటించుకున్నారు. కొత్తగా మరికొందరికి పింఛన్లు జాబితాలో చేర్చామని, అందుకోసం నిధులను సైతం ప్రభుత్వం విడుదల చేసిందని గుర్తు చేశారు. కొత్తగా బియ్యం కార్డులు, ఆరోగ్య శ్రీ కార్డులు వలంటీర్లు ఇంటికి వెళ్లి మరీ అందిస్తున్నారని ఆయన ప్రకటించారు.

పింఛన్లు రూ. 2,500 నుంచి రూ.2,750కి పెంచాం. ఖర్చుకు వెనకాడకుండా లబ్ధిదారుల సంక్షేమం కోసం పాడుపడుతున్నాం. గత ప్రభుత్వంలో కేవలం 39 లక్షల మందికి మాత్రమే పెన్షన్ అందేది.. మేం అధికారంలోకి వచ్చాక ఆ సంఖ్య పెరిగింది. ఇప్పుడు ఏకంగా 64 లక్షల మందికి పెన్షన్ అందిస్తున్నాం. గత ప్రభుత్వంలో పెన్షన్ల కోసం చేసిన ఖర్చు కేవలం రూ.400 కోట్లు. ఈ ప్రభుత్వంలో పెన్షన్లకే రూ.1,765 కోట్లు ఇస్తున్నాం. దేశంలో రూ. 2,750 నుంచి పదివేల రూపాయల దాకా పెన్షన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీనే.

గత ప్రభుత్వంలో పింఛన్లు కావాలంటే.. జన్మభూమి కమిటీల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి. లంచాలు చెల్లించాల్సిన పరిస్థితి. కానీ, ఇప్పుడు గత ప్రభుత్వంలో మాదిరి పింఛన్ల విషయంలో వివక్ష లేదు, అవినీతికి తావు లేదు, కత్తిరింపులు లేవు, ఎగ్గొట్టడాలు లేవు. ఇప్పుడు.. ఎక్కడా ఎలాంటి తారతమ్యాలు లేకుండా కేవలం అర్హత అనే దాని ప్రామాణికంగా పింఛన్ అందిస్తున్న వ్యవస్థ మీ బిడ్డ హయాంలో జరుగుతోంది. ఇది మనసున్న పరిపాలన. చెడు చేసిన వాళ్లకు సైతం మంచి చేయాలనే తపనే తప్ప మరొక ఉద్దేశ్యమే కనిపించదని ఆయన స్పష్టం చేశారు. గత ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి తేడాలను గమనించాలని లబ్ధిదారులను ఉద్దేశించి సీఎం వైఎస్ జగన్ పిలుపు ఇచ్చారు.

ఫొటో షూట్, డ్రామాలే చంద్రబాబు నైజం

కోర్టులో ఓ జడ్జిగారి ముందుకు వచ్చి.. 'అయ్యా.. తల్లిదండ్రులు లేని వాడ్ని నన్ను శిక్షించకండి' అని బోరున ఒకాయన ఏడ్చాడట. ఆ ఏడ్పు చూసి జడ్జిగారు చలించి పోయి, జాలిపడి.. ప్రాసిక్యూటర్‌ను అడిగాడట. 'ఇంతకీ ఈ మనిషి చేసి తప్పేంటని?' అడిగారా జడ్జి. "నిజమే సార్.. ఈ మనిషికి తల్లిదండ్రులు లేరు సార్. కారణం, ఆ తల్లిదండ్రులను చంపేసిన వ్యక్తే ఈ వ్యక్తి సార్" అని జడ్జికి బదులు ఇచ్చాడు ఆ ప్రాసిక్యూటర్. చంద్రబాబును చూస్తే ఇలాగే అనిపిస్తోందని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు.

ఎన్టీఆర్‌ను అడ్డుపెట్టుకుని శవరాజకీయాలు చేసే నైజం ప్రతిపక్ష నేత చంద్రబాబుదని సీఎం జగన్ విమర్శించారు. రాజమండ్రి వైఎస్ఆర్ పెన్షన్ కానుక పంపిణీదారుల ముఖాముఖి కార్యక్రమంలో ఆయన టీడీపీ అధినేతపై విమర్శలు సంధించారు. "ఎన్టీఆర్‌ను వెన్నుపోటు పొడిచింది ఈయనే. ఎన్నికలప్పుడు ఫొటోకి దండ వేసి మహానుభావుడంటూ ఓట్లు అడిగేది ఈయనే. చంపేది ఈయనే.. మళ్లీ మొసలి కన్నీరు కారుస్తాడని' సీఎం జగన్ ఎద్దేవా చేశారు. ఈ పెద్ద మనిషికి తెలిసింది వెన్నుపోటు పొడవడం, ఫొటోషూట్, డ్రామాలు చేయడం, మొసలి కన్నీరు కార్చడం.. ఇవి మాత్రమే తెలుసన్నారాయన.

ఇదే ఫొటో షూట్ కోసం, డ్రోన్ షాట్‌ల కోసం ఇదే రాజమండ్రిలో గోదావరి పుష్కరాల్లో ముఖ్యమంత్రిగా ఉండి 29 మందిని బలి తీసుకున్నాడు. నిలదీస్తే.. కుంభమేళాలో చనిపోలేదా? అంటూ మాట్లాడతాడు. కందుకూరు సభలో జనం తక్కువ వస్తే.. ఎక్కువ వచ్చారని చూపించేందుకు రోడ్డు మీద ఒక సందులో జనాలను నెట్టి ర్యాలీ నిర్వహించాడు. అక్కడ ఎనిమిది మందిని బలిగొన్నాడు. వెంటనే మౌనం పాటించాలంటాడు.. ఆస్పత్రికి వెళ్తాడు.. మళ్లీ షూటింగ్ కోసం వస్తాడు. చనిపోయిన వాళ్లకు చెక్కు పంపిణీలంటాడు. తాను వచ్చేదాకా చీరలు కూడా పంచొద్దంటూ. చంపేసి మానవతావాదిలా చంద్రబాబు డ్రామాలు ఆడతాడు. ఇవేకాదు..

కొత్త సంవత్సరం రోజున మరో ముగ్గురిని బలి తీసుకున్నాడు. ఇదంతా మనం చూస్తున్నాం. ఇదంతా గమనించాలి కూడా. ఇంత డ్రామాలను ఈనాడు, టీవీ5, ఆంధ్రజ్యోతి రాయవు. దత్తపుత్రుడు ఏనాడూ నిలదీయడు. తానే పేదలను చంపేసి.. టీడీపీ కోసం ప్రాణత్యాగం చేశాడంటాడు చంద్రబాబు అని సీఎం జగన్ నిలదీశారు. అలాంటి పెద్ద మనిషిని మళ్లీ అధికారంలోకి తెచ్చేందుకు ఎల్లో మీడియా, దత్తపుత్రుడు ప్రయత్నిస్తున్నాయని సీఎం జగన్ తెలిపారు. అలాంటివేం తనకు లేకున్నా.. తనకు ఆ దేవుడి దయ, మీ అందరి చల్లని ఆశీస్సులు ఉన్నాయని చెప్పారు. మీ బిడ్డ నమ్ముకుంది అన్ని వర్గాలను, పేదలను. జాగ్రత్తగా ఆలోచన చేయండి.. పొరపాటు చేస్తే నాశనాన్ని కొని తెచ్చుకున్నట్లేనని తెలిపారు. దేవుడి దయతో ఇంకా మంచి చేసే అవకాశం ఇవ్వాలని, ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ సెలవు తీసుకున్నారాయన.

ఎంపిక చేసిన ప్రదేశాల్లోనే సభలు, ర్యాలీలు.. ఏపీ హెూంశాఖ ఉత్తర్వులు

అమరావతి: రాష్ట్రంలో రోడ్ షో సభలు, ర్యాలీలను నియంత్రించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. నెల్లూరు జిల్లా కందుకూరు, గుంటూరుల్లో ఇటీవల జరిగిన తొక్కిసలాట ఘటనల నేపథ్యంలో రాష్ట్ర హెూంశాఖ మార్గదర్శకాలు జారీచేసింది. మున్సిపల్, పంచాయతీ రహదారులు, రోడ్డు మార్జిన్ల వద్ద పోలీసు యాక్ట్ నిబంధనలను అమలు చేయనున్నారు. ఆయా ప్రాంతాల్లో రోడ్డు షోలు నిర్వహించకుండా చూడాలని ఆదేశాల్లో హెూంశాఖ పేర్కొంది.

రోడ్డుకు దూరంగా ప్రజలకు ఇబ్బందిలేని విధంగా సభలు, రోడ్డు షోలు నిర్వహించేందుకు ప్రత్యామ్నాయ ప్రదేశాలను ఎంపిక చేయాలని అధికారులకు హెూంశాఖ సూచించింది. ఎంపిక చేసిన ప్రదేశాల్లోనే సభలు, ర్యాలీలు జరిగేలా చూడాలని స్పష్టం చేసింది. అత్యంత అరుదైన సందర్భాల్లో షరతులతో కూడిన అనుమతివ్వనున్నట్లు పేర్కొంది.

ఆంధ్రా ప్రజలకు కేసీఆర్ క్షమాపణ చెప్పాలి

- జీవీఎల్ నరసింహారావు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పలువురు నేతలను బీఆర్ఎస్ పార్టీలో చేర్చుకున్న క్రమంలో తెలంగాణ సీఎం కేసీఆర్‌పై బీజేపీ రాజ్యసభ సభ్యుడు జీవీఎల్ నరసింహారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ పార్టీలు ఏపీకి అవసరం లేదని స్పష్టం చేశారు. ఇక్కడి ప్రజలు కేసీఆర్‌ను ఎందుకు సమర్థించాలని ప్రశ్నించారు. ఆంధ్రా ప్రజలకు సీఎం కేసీఆర్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. 'తెలంగాణ పార్టీలు ఏపీకి అవసరం లేదు. తెలంగాణ ప్రజలే బీఆర్ఎస్‌ను ఛీ కొడుతున్నారు. ఏపీ ప్రజలు కేసీఆర్‌ను ఎందుకు సమర్థించాలి? ఏపీ ప్రజలను తిట్టినందుకు కేసీఆర్‌ను సమర్థించాలా? ఆంధ్రా వాళ్లను తరిమి తరిమి కొడతామన్నందుకు సమర్థించాలా? కోవిడ్ సమయంలో ఏపీ ప్రజలు వైద్యం కోసం వస్తే బోర్డర్‌లో అడ్డుకున్నావ్. ఆంధ్రాకు రావాల్సిన నీటిని సముద్రం పాలు చేస్తున్నావ్. పోలవరం ఎత్తు తగ్గించాలంటూ సుప్రీంను ఎందుకు ఆశ్రయించారు? రాష్ట్రాన్ని ఎడారిలా మార్చాలనుకున్న కేసీఆర్ ఏపీలో ఎలా రాజకీయం చేస్తారు? ఏపీకి రావాల్సిన నిధులను ఇంతవరకు రాకుండా చేశావ్. ఆంధ్రా ప్రజలకు కేసీఆర్ క్షమాపణ చెప్పాలి' అని ఆగ్రహం వ్యక్తం చేశారు బీజేపీ ఎంపీ జీవీఎల్ నరహింహారావు.

పాక్ ఉగ్ర కేంద్రం కాదు.. అంతకంటే ఎక్కువే : జైశంకర్

పాకిస్థాన్ : పాకిస్థాన్‌కు 'ఉగ్రవాద కేంద్రం' అనే పదం చాలా చిన్నది.. నేను అంతకంటే కఠినమైన పదాన్ని వాడతాననిహొవిదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్.జైశంకర్ అన్నారు. ఆస్ట్రియా పర్యటనలో ఉన్న ఆయన వియన్నాలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. "మాకు జరిగిన దాన్ని దృష్టిలో పెట్టుకొంటే ఆ దేశాన్ని ఉగ్రవాద కేంద్రం అనడం చాలా బ్యాలెన్సింగ్‌గా వాడే దౌత్యపదం. ఈ దేశం కొన్నేళ్ల క్రితం మా పార్లమెంట్‌పై దాడి చేసింది. పాకిస్థాన్ మా ముంబయి నగరంపై దాడి చేసి హెూటళ్లు, విదేశీయులను లక్ష్యంగా చేసుకొంది. ఇదే దేశం నిత్యం ఉగ్రవాదులను సరిహద్దులు దాటిస్తోంది. వారు వారి భూభాగాలను నియంత్రిస్తున్నారనే నేను అనుకొంటాను. ఒక వేళ పట్టపగలే అక్కడ ఉగ్ర శిబిరాలు, శిక్షణ, నిధుల సమీకరణ జరుగుతున్నా.. ముఖ్యంగా అక్కడ ఉగ్రవాదులు సైనిక స్థాయి శిక్షణ, యుద్ధ వ్యూహాలు నేర్చుకొంటున్నా.. పాకిస్థాన్‌కు తెలియదా..?" అని ప్రశ్నించారు.

భారత్–చైనా సరిహద్దుల్లో డ్రాగన్ వ్యవహరిస్తోన్న దూకుడు ప్రవర్తన పట్ల కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. సరిహద్దు అంశాల్లో భారత్‌తో చేసుకున్న ఒప్పందాలను చైనా పాటించడంలేదని.. అందువల్లే రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు చోటుచేసుకుంటున్నాయన్నారు. వాస్తవాధీన రేఖను ఏకపక్షంగా మార్చేందుకు డ్రాగన్ ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. ప్రస్తుతం ఆస్ట్రియా పర్యటనలో ఉన్న ఆయన వియన్నాలో ఆ దేశ నేషనల్ బ్రాడ్‌కాస్టర్ ఓఆర్ఎఫ్‌తో సోమవారం మాట్లాడారు. సరిహద్దు ప్రాంతాల్లో భారీగా బలగాలను మోహరించకూడదని చైనాతో భారత్ ఒప్పందాలు చేసుకుందని.. అయితే, డ్రాగన్ వాటిని పాటించడంలేదన్నారు. వాస్తవాధీన రేఖని మార్చేందుకు చైనా ఏకపక్షంగా మార్చరాదని చేసుకున్న ఒప్పందాన్ని సైతం డ్రాగన్ పట్టించుకోకుండా వ్యవహరిస్తుండటం వల్లే సరిహద్దుల్లో ప్రస్తుత పరిస్థితులు తలెత్తుతున్నాయని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

HAPPY BIRTHDAY
నేడు మొదటి పుట్టిన రోజు
జరుపుకుంటున్న
మా చిన్ని కృష్ణుడు
చి॥ బండారు జాగ్రవ్ ధీర్‌కు
మొదటి పుట్టిన రోజు
శుభాకాంక్షలు...
1st BIRTHDAY CELEBRATIONS
నానమ్మ : ఆర్ఎస్‌వివిఎన్ మణి
అక్క : ఆద్విఖరావు బండారు
జన్మదినోత్సవ వేడుకలు : 29/436, ఇనకుదురుపేట, మచిలీపట్నం
సమయం : 4.1.2023 రాత్రి 7గం॥లకు

వలస ఓట్లపై హడావిడి

ఎన్నికల్లో ఓటర్ల భాగస్వామ్యం పెంచడానికి చేస్తున్న సరికొత్త ఆలోచన చర్చ రేపుతోంది. దేశీయంగా వలస వెళ్ళిన ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకొనేందుకు వీలుగా రిమోట్ ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఆర్వీఎం)లను తీసుకురావాలనే ప్రయత్నంపై భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. భారత ఎన్నికల సంఘం జనవరి 18న ఈ కొత్త యంత్రాల ప్రయోగాత్మక ప్రదర్శన జరుపుతోంది. అది చూసి, నెలాఖరులోగా తమ సూచనలు తెలియపరచాలని రాజకీయ పార్టీలను ఆహ్వానించింది.

ఏడు పదులు దాటిన భారత ప్రజాస్వామ్య ఎన్నికల చరిత్రలో ఇలా దేశంలోని లక్షలాది వలసజీవుల్ని సైతం భాగం చేయాలనే ఆలోచన స్వాగతనీయమే. కానీ, ఇప్పుడున్న ఈవీఎంల వినియోగంపైనే సందేహాలు ముసురుతున్న వేళ... కొత్త ప్రయత్నం ఏ మేరకు లోపరహితమన్నది చూడాలి. ఇప్పటికే, కాంగ్రెస్, తృణమూల్, డీఎంకె సహా ప్రతిపక్షాలు లేవనెత్తుతున్న ప్రశ్నలకు జవాబులు వెతకాలి.

వలస జీవులకు రిమోట్ ఓటింగ్ కల్పించడంపై ఎన్నికల సంఘంలో చర్చలు కొత్తేమీ కాదు. దేశీయ వలసదారులకు ఓటింగ్ అవకాశాలు కల్పించాలంటూ కొన్నేళ్ళుగా అభ్యర్థనలున్నాయి. అలా వచ్చిన ఓ అభ్యర్థనపై సుప్రీమ్ కోర్ట్ 2015లోనే ఆదేశాలిచ్చింది. రిమోట్ ఓటింగ్‌కు అవకాశాలు పరిశీలించాలని ఎన్నికల సంఘాన్ని నిర్దేశించింది. పరోక్ష ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్, ఇంటర్నెట్ ఓటింగ్, ముందస్తు ఓటింగ్ లాంటి పలు మార్గాలను ఎన్నికల సంఘ అధికారుల కమిటీ పరిశీలించింది. రకరకాల కారణాలతో ఆ పద్ధతులను సిఫార్సు చేయలేదు.

సమగ్ర ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని సదరు కమిటీ సిఫార్సు చేసింది. ఎన్నికల సంఘం మాత్రం తాజాగా సమస్య సాంకేతిక పరిష్కారంతో, ఈ బహుళ నియోజకవర్గ రిమోట్ ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఆర్వీఎం) నమూనాను ముందుకు తెచ్చింది. ఇప్పటికే వాడుతున్న ఈవీఎం మోడల్‌కు మార్పులు చేర్పుల రూపమే –ఆర్వీఎం. వలసజీవులు తాము పనిచేస్తున్న నగరాల్లోని పోలింగ్ కేంద్రాల్లోనే తమ స్వస్థలానికి చెందిన నియోజక వర్గాల ఓటింగ్‌లో పాల్గొనేందుకు ఇది వీలు కల్పిస్తుంది.

ఈ ప్రతిపాదన అమలైతే సొంతూరికి దూరంగా ఉన్న ఓటర్ తన సొంత నియోజక వర్గం తాలూకు రిటర్నింగ్ అధికారితో ఆన్‌లైన్‌లో కానీ, ఆఫ్‌లైన్‌లో కానీ ముందుగా రిమోట్ ఓటరుగా రిజిస్టర్ చేయించుకోవాలి. అప్పుడు ప్రస్తుతం సదరు ఓటర్ నివసిస్తున్నచోటే ప్రత్యేక పోలింగ్ కేంద్రం, ఆర్వీఎం పెడతారు. ప్రభుత్వ రంగ సంస్థ ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా రూపొందించిన ఈ ఆర్వీఎం వివిధ నియోజక వర్గాలకు ఒకేసారి పనిచేస్తుందట.

ఓటర్ నియోజక వర్గాన్ని బట్టి అప్పటికప్పుడు మారే డైనమిక్ బ్యాలెట్ డిస్‌ప్లే ద్వారా ఒకే రిమోట్ పోలింగ్ బూత్ నుంచి 72 నియోజక వర్గాలకు అది పనికొస్తుందట. దీనికి ఇంటర్నెట్ కనెక్టివిటీ అవసరం లేదట. ఆలోచన మంచిదే. ఈ యంత్రాల్ని సరిగ్గా వినియోగిస్తే గనక స్వస్థలం నుంచి వలస వెళ్ళిన ఓటర్లు ఇప్పుడిక తమ రాజ్యాంగబద్ధమైన ఓటు హక్కు వినియోగానికి కష్టపడి సొంత జిల్లాలకు వెళ్ళాల్సిన అవసరం లేదు. వెళ్ళలేని పరిస్థితుల్లో తమ హక్కును వృథా కానివ్వనక్కర లేదు.

2011 నాటి జనాభా లెక్కల ప్రకారం 37 శాతం జనాభా (45.36 కోట్ల మంది) తమ స్వస్థలాల్ని వదిలి, దేశీయంగా వలసపోయినవారే. వీరిలోనూ నూటికి 85 మంది తమ సొంత రాష్ట్రంలోనే విద్య, ఉద్యోగం, వివాహం లాంటి రకరకాల కారణాలతో గ్రామాల నుంచి పట్టణ ప్రాంతాలకు వలసపోతున్నారు. వీరంతా ఎన్నికల వేళ స్వస్థలాల్లో ఓటు వినియోగించుకోలేక పోతున్నారు.

2019 సార్వత్రిక ఎన్నికల్లో 91.2 కోట్ల మంది భారతీయులకు ఓటు హక్కుంటే, వారిలో 67.4 శాతమే ఓటేశారు. 30 కోట్ల పైచిలుకు మంది తమ హక్కును వినియోగించుకోలేదు. అంటే, ప్రతి ముగ్గురిలో ఒకరు ఓటు వేయనే లేదు. వలస వల్ల అధికశాతం ఓటు హక్కు వినియోగించు కోవట్లేదు గనక, వారు ఎక్కడున్నా ఓటేసే వీలు కల్పిస్తే పోలింగ్ శాతం పెరుగుతుందనేది ఎన్నికల సంఘం ఆలోచన.

దీనికి చట్టపరంగా, సాంకేతికంగా, పాలనాపరంగా అనేక సమస్యలున్నాయి. 'వలసజీవి' అనే మాటకు భారత రిజిస్ట్రార్ జనరల్, కేంద్ర కార్మిక శాఖ, జాతీయ నమూనా సర్వే సంస్థల్లో ఒక్కోచోట ఒక్కో నిర్వచనం ఉంది. అసలు స్వస్థలానికి ఎంతకాలంగా దూరంగా ఉంటే వలస ఓటర్? రిమోట్ నియోజకవర్గాల్లో ఎన్నికల నియమావళి అమలుచేసేదెట్లా? ఈ వలసజీవుల్ని ఎలా గుర్తించాలి, ఎలా సురక్షిత వాతావరణం కల్పించాలి? రిమోట్ ఓటర్ల డేటా లేదని ఎన్నికల సంఘమే చెబుతోంది. కానీ, 2023లో 9 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో ప్రయోగాత్మకంగా ఆర్వీఎంలను వాడాలనీ, 2024 సార్వత్రిక ఎన్నికలకు పూర్తిగా అమలు చేయాలనీ పాలకుల పనుపున తహతహలాడుతోంది.

అసలు ముందుగా ప్రజాప్రాతినిధ్య చట్టం, ఎన్నికల నిర్వహణ, ఓటర్ల నమోదు నియమాలు మార్చాలి. ఆలోచించి చేయాల్సిన ఈ పనుల్ని హడావిడిగా నడిపించి, చటుక్కున చేతిలోకి రిమోట్ తీసుకుంటే అనుమానాలు బలపడతాయి. ఎలక్ట్రానిక్ డిస్‌ప్లేతో ఓటింగ్‌పై అంతర్జాతీయంగానూ అనుమానాలున్నాయి. బలమైన ఆధారాలు లేకున్నా ఎన్నికల్లో మోసాలకు ఇది వీలు కల్పిస్తుందని ఓ భావన.

సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామింగ్‌లో కుయుక్తులు, యంత్రాల భద్రత, వేసిన ఓట్లు ఏ మేరకు సురక్షితం లాంటి చర్చనీయాంశాలున్నాయి. ఇటీవల గుజరాత్ ఎన్నికల్లో ఆఖరి గంటలో 10 –12 శాతం ఓటింగ్ రేపిన సందేహాలనూ విస్మరించలేం. రేపు రిమోట్ ఓటింగ్‌లోనూ ఇలాంటివే పరిపాటైతే, అసలు ఎన్నికల ప్రక్రియపైనే నమ్మకం పోతుంది. అప్పుడిక ప్రజాస్వామ్యానికి అర్థం ఏముంటుంది!

రాహుల్ గాంధీకి అయోధ్య రామజన్మ భూమి ప్రధాన పూజారి లేఖ..

ఢిల్లీ : భారత్ జోడో యాత్రలో బిజీగా ఉన్న కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి అయోధ్య రామజన్మభూమి ప్రధాన పూజారి ఆచార్య సత్యేంద్ర దాస్ లేఖ రాశారు. రాముడి ఆశీస్సులు రాహుల్‌కు లభించాలన్నారు. దేశాన్ని ఏకతాటిపైకి తెచ్చేందుకు రాహుల్ చేపట్టిన యాత్ర ఉద్దేశం ఫలవంతం కావాలని ఆకాంక్షించారు. "మీరు ప్రజల సుఖం, సంతోషం కోసం ఉత్తమమైన లక్ష్యం దిశగా పనిచేస్తున్నారు. మీకు రాముడి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నాను" అని తన సందేశంలో సత్యేంద్ర దాస్ పేర్కొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అయోధ్య జిల్లా ప్రతినిధి సునీల్ కృష్ణ గౌతం మాట్లాడుతూ " సత్యేంద్ర దాస్ ఈ యాత్రలో పాల్గొనాలను కున్నారు. ఆయన ఆరోగ్యం సహకరించకపోవడంతో రావడంలేదు. ఆయన నైతిక మద్దతును లేఖ ద్వారా వెల్లడించారు" అని పేర్కొన్నారు. దాదాపు తొమ్మిది రోజుల విరామం తర్వాత భారత్ జోడో యాత్ర ఢిల్లీలో మంగళవారం పునఃప్రారంభమైంది. ఇప్పటికే ఈ యాత్ర 110 రోజుల్లో దేశవ్యాప్తంగా 3,000 కిలోమీటర్లు పూర్తి చేసుకొంది. సెప్టెంబర్ 7వ తేదీన కన్యాకుమారీలో మొదలైన యాత్ర తమిళనాడు, కేరళ, కర్నాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మధ్యప్రదేశ్, రాజస్థాన్,మహారాష్ట్ర, హరియాణలను దాటింది. జనవరి 26 శ్రీనగర్‌లో ఈ యాత్ర ముగియనుంది. ఈ యాత్ర నేడు ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లోకి ప్రవేశించనుంది. ఈ యాత్రకు ప్రతిపక్ష నాయకులు ఎస్పీహెఅధినేత అఖిలేశ్ యాదవ్, బీఎస్పీ చీఫ్ మాయావతి మద్దతు పలికారు.

ఢిల్లీ మద్యం కేసులో నిందితులకు బెయిల్

ఢిల్లీ : ఢిల్లీ మద్యం కేసులో నిందితులైన ఎక్సైజ్ శాఖ మాజీ అధికారులు కుల్దీప్‌సింగ్, నరేందర్‌సింగ్‌తోపాటు ముత్తా గౌతమ్, అరుణ్ పిళ్లై, వ్యాపారవేత్త సమీర్ మహేంద్రులకు బెయిల్ మంజూరైంది. సీబీఐ దాఖలు చేసిన ఛార్జిషీట్‌పై విచారణ సందర్భంగా రౌస్ అవెన్యూ కోర్టు వారికి మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. ఒక్కొక్కరికి రూ.50వేల పూచీకత్తుపై బెయిల్ ఇచ్చింది. అనంతరం తదుపరి విచారణను జనవరి 24కి వాయిదా వేసింది.

ROUSE AVENUE DISTRICT COURT
राउज एवेन्यू जिला न्यायालय

మరోవైపు నిందితుల రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పై సీబీఐకి న్యాయస్థానం నోటీసు ఇచ్చింది. ఇప్పటికే మరో ఇద్దరు నిందితులు విజయ్ నాయర్, అభిషేక్ బోయినపల్లికి సీబీఐ నమోదు చేసిన కేసులో ట్రయల్ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. నవంబర్ 25న 10వేల పేజీలతో ఏడుగురిని నిందితులుగా పేర్కొంటూ తొలి ఛార్జిషీట్‌ను సీబీఐ దాఖలు చేసింది.

ఆర్టీసీలో ఆఫర్లు.. టిక్కెట్‌లో 25 వరకు శాతం రాయితీ

నలుగురు ఒకేసారి టిక్కెట్ తీసుకుంటే ఐదు శాతం రాయితీ

- వయో వృద్ధులకు 25 శాతం
- ఈ-వ్యాలెట్ ద్వారా బుక్‌చేసుకుంటే ఐదు శాతం
- ముందస్తు తిరుగుప్రయాణంపై తగ్గింపు
- ప్రయాణికులను ఆకర్శించేందుకు ఆర్టీసీ యత్నాలు

కడప: ప్రజా రవాణా సంస్థ ప్రయాణికులను ఆకర్శించేందుకు విశ్వప్రయత్నాలు చేస్తోంది. ఇందుకోసం వివిధ రకాల ఆఫర్లను ప్రకటించింది. ప్రయాణికులు ప్రైవేటు ఆపరేటర్ల వైపు వెళ్లకుండా అనేక చర్యలు చేపడుతోంది. మరోవైపు ఆక్యుపెన్సీ రేషియో (ఓఆర్) మెరుగు పరుచుకునేందుకు పాటుపడుతోంది. అలాగే సీనియర్ సిటిజన్ల (వయో వృద్ధులు)కు టిక్కెట్‌లో 25 శాతం రాయితీ కల్పిస్తోంది. దీంతోపాటు ఇప్పుడు మరికొన్ని రాయితీలను కల్పించింది.

నలుగురు ప్రయాణికులు (పిల్లలతోసహా) ఒకేసారి టిక్కెట్ తీసుకుంటే ఛార్జి మొత్తంలో 5 శాతం రాయితీ కల్పించింది. ఇది కుటుంబాలతో కలిసి ప్రయాణం చేసే వారికి లాభదాయకంగా ఉంటుంది. మరోవైపు ఈ–వ్యాలెట్ ద్వారా టిక్కెట్‌ను బుక్ చేసుకుంటే ఛార్జిలో ఐదుశాతం సొమ్ము తగ్గించే వెసులుబాటు కల్పించింది.

A.P.S.R.T.C
కడప
AP21 TA 5166

ప్రయాణికులు రానుపోను టిక్కెట్‌ను ముందుగా రిజర్వు చేసుకుంటే తిరుగు ప్రయాణ ఛార్జిలో పది శాతం తగ్గిస్తోంది. ఈ సదుపాయాన్ని సంక్రాంతి, దసరా వంటి పండుగల సీజన్లలో నడిపే ప్రత్యేక సర్వీసులకు వర్తింపజేస్తోంది.

ప్రస్తుతం సంక్రాంతి సీజన్ కావడంతో వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రయాణికులు రాకపోకలు సాగిస్తారు. దీంతో ప్రయాణికులకు, ఆర్టీసీకి ప్రయోజనం చేకూరే అవకాశం ఉంది. ఆర్టీసీ అధికారులు ఇప్పటికే రానున్న సంక్రాంతికి కడప జోన్‌లోని కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, సత్యసాయి, చిత్తూరు, తిరుపతి జిల్లాల నుంచి 400–450 ప్రత్యేక సర్వీసులను నడపనున్నారు. ఈ బస్సుల్లో రెగ్యులర్ ఛార్జీలే తప్ప మునుపటిలా టిక్కెట్‌పై 50 శాతం అదనపు ఛార్జీలు వసూలు చేయబోమని ఆర్టీసీ అధికారులు ఇప్పటికే ప్రకటించారు. ఆర్టీసీ అందిస్తున్న రాయితీ సదుపాయాలను వినియోగించుకోవాలని కడప జోన్ ఈడీ గోపీనాథ్‌రెడ్డి కోరారు.

వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌పై రాళ్ల దాడి.. ఎన్ఐఏ దర్యాప్తునకు భాజపా డిమాండ్

మాల్డా : ఇటీవల పశ్చిమబెంగాల్‌లోని హావ్‌డా నుంచి న్యూజల్పాయిగుడి మధ్య ప్రారంభమైన వందే భారత ఎక్స్‌ప్రెస్ రైలుపై రాళ్ల దాడి జరిగింది. మాల్డా జిల్లాలోని కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ఈ రైలుపై రాళ్లు విసిరారు. ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాలేదని.. మాల్డా పట్టణానికి 50కి.మీల దూరంలో కుమార్‌గంజ్ రైల్వేస్టేషన్ సమీపంలో సోమవారం సాయంత్రం ఈ ఘటన చోటుచేసుకున్నట్టు రైల్వే అధికారులు వెల్లడించారు. ఈ దాడిలో 22303 నంబర్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలులో సీ13 కోచ్ అద్దాలు ధ్వంసమైనట్టు తెలిపారు. సోమవారం సాయంత్రం 5.10గంటల సమయంలో ఈ ఘటన జరిగినప్పటికీ రైలు మధ్యలో ఆగలేదని.. తర్వాత ఆగాల్సిన మాల్డా టౌన్ రైల్వేస్టేషన్‌లోనే ఆగిందని తెలిపారు. ఈ ఘటనపై ఆర్‌పీఎఫ్ అధికారులు దర్యాప్తు చేస్తున్నట్టు వెల్లడించారు.

ఎన్ఐఏ దర్యాప్తునకు సువేందు డిమాండ్

డిసెంబర్ 30న హావ్‌డా రైల్వేస్టేషన్ నుంచి ప్రధాని నరేంద్ర మోదీ ఈ రైలును వర్చువల్‌గా ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో నిన్న సాయంత్రం రైలుపై రాళ్ల దాడి జరగడంపై బెంగాల్ ప్రతిపక్ష నేత, భాజపా నేత సువేందు అధికారి ఆశ్చర్యం వ్యక్తంచేశారు. ఈ రైలు ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా భాజపా శ్రేణులు హావ్‌డా రైల్వేస్టేషన్ వద్ద జై శ్రీరామ్ నినాదాలు చేసినందుకు ప్రతీకారంగానే ఈ దాడి జరిగిందని ఆరోపించారు. దేశం గర్వించదగిన వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలుపై మాల్డా జిల్లాలో రాళ్లు రువ్వడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. ఈ రైలు ప్రారంభోత్సవం రోజున హావ్‌డా రైల్వేస్టేషన్‌లో జైశ్రీరామ్ నినాదాలు చేసిందుకు ఇది ప్రతీకారమా? అని ప్రశ్నిస్తూ ట్వీట్ చేశారు. ఈ ఘటనపై ఎన్ఐఏతో దర్యాప్తు జరిపించి నిందితుల్నిహెకఠినంగా శిక్షించాలని కోరారు.

ఇటీవల బెంగాల్‌లో తొలి వందే భారత్ రైలు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రధాని మోదీ వర్చువల్‌గా పాల్గొనగా.. ఆ వేదికపై ఆసీనురాలయ్యేందుకు సీఎం మమతా బెనర్జీ నిరాకరించారు. అంతకముందు ఆమె సభా ప్రాంగణానికి చేరుకొంటున్న సమయంలో కొందరు భాజపా కార్యకర్తలు జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేయడంతో ఆమె అసహనానికి గురయ్యారు. వేదికపైకి రావాలని రాష్ట్ర గవర్నర్ సీవీ ఆనంద బోస్, కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ విజ్ఞప్తి చేసినా ఫలితం లేకపోయింది. వేదికపైకి వెళ్లబోనంటూ అలకబూనిన దీదీ.. ప్రేక్షకుల మధ్యలోనే కూర్చొని ప్రధాని మోదీ వీడియో కాన్ఫరెన్స్‌లోకి వచ్చినప్పుడు అక్కడి నుంచే అభివాదం చేశారు. ప్రభుత్వ కార్యక్రమంలో ఒక పార్టీకి సంబంధించిన నినాదాలు చేయడం రాష్ట్రంలో రాజకీయ వివాదానికి దారితీసిన విషయం తెలిసిందే.

భద్రాచలం రాముల వారిని ఆంధ్రప్రదేశ్‌కి అప్పచెప్పి అప్పుడు రాజకీయాలు మాట్లాడాలి: సోమువీర్రాజు

(విన్యూస్, విజయవాడ): భద్రాచలం రాముల వారి ని ఆంధ్రప్రదేశ్ కి అప్పచెప్పి అప్పుడు రాజకీయాలు మాట్లాడాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోమువీర్రాజు కెసిఆర్ ను హెచ్చరించారు.

కర్నూలు లో తనను కలిసిన మీడియాతో సోము వీర్రాజు మాట్లాడుతూ టిఆర్ఎస్‌కి విఆర్ఎస్ ఇచ్చి బిఆర్ ఎస్ అంటూ కేసీఆర్ పగటి కలలు కంటున్నారని వ్యంగ్యోత్తులు విసిరారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం లో అడ్డుపడి కేసీఆర్ ఆంధ్రా అంటూ రాజకీయ కూని రాగాలు తీయడం ఏంటని ప్రశ్నించారు

ప్రాంతీయ వాదంతో ఉన్మాదిలా వ్యవహరించి ఆంధ్రప్రదేశ్ సమస్యలు పై మాట్లాడ్డానికి సిగ్గుందా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సభలు సమావేశాలు పై వైసీపీ ప్రభుత్వం తీసుకుని వచ్చిన జీవో పై సోము వీర్రాజు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇదేం రోడ్లు పై పాదయాత్ర చేసి అధికారంలోకి వచ్చిన వైసీపీ సభలు,సమావేశాలు నియంత్రణ చేస్తూ తీసుకుని వచ్చిన జీవో పబ్లిక్ డొమైన్ లో ఎందుకు అప్ లోడ్ చేయలేదన్నారు.ఈకారణంగా ప్రభుత్వ కోణం పై అనుమానాలు వస్తున్నాయి అన్నారు. రాజకీయ సభల్లో వరుసగా సామాన్యులు ప్రాణాలు పోగొట్టుకున్న దుర్ఘటనకు కారణాలు అన్వేషణ చేయాలన్నారు. ఈ తరహా సంఘటనలు జరగకుండా చేయడానికి అధికార యంత్రాంగం తీసుకున్న చర్యలు ఏంటన్నారు.

కుసుమ హరనాధ మందిరంలో జరిగిన దొంగతనం కేసులలోని నిందితునికి జైలు శిక్ష విధించిన న్యాయస్థానం

(విన్యూస్, విజయవాడ): విజయవాడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో శేషయ్య వీధిలోని శ్రీ కుసుమ హరనాథ్ సేవా సమితి మందిరంలో ప్రతి రోజూ ఉదయం సాయంత్రం పూజలు నిర్వహిస్తునట్లు, రాత్రి సమయంలో తాళం వేసి మరుసటి రోజు ఉదయం తాళం తీసి పంతులు గారు పూజలు నిర్వహిస్తారని, అదేవిధంగా ది.26.11.2021 తేదిన తాళం వేసి మరుసటి రోజు చూడగా తాళం పగలగొట్టబడి ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు 8 కే.జి.ల వెండి మకర తోరణాన్ని దొంగతనానికి పాల్పడినట్లు, గతంలో కూడా ఇదే మందిరంలో ఇదే విధంగా జరిగిన దొంగతనంపై ఫిర్యాదు కూడా ఇచ్చినట్లు, ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి వారి సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకొని ఆధారాలను సేకరించి దర్యాప్తు ప్రారంభించారు.

దర్యాప్తులో భాగంగా ఆధారాలను సేకరించి అనుమానితులపై నిఘా ఏర్పాటు చేసి ది.12.12.2021 తేదీన పై కేసులో నిందితుడైన తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ తుకారం గేటు ప్రాంతానికి చెందిన అంగోతు రాములు నాయక్ ను వన్ టౌన్ పోలీస్ వారు అదుపులోకి తీసుకుని విచారించి అతని వద్ద వున్న వెండి మకర తోరణాన్ని స్వాదీనం చేసుకోవడం జరిగింది. గతంలో ఇదే మందిరంలో వెండి వస్తువులను దొంగతనం చేసినట్లు నేరం ఒప్పుకుని దొంగలించిన వెండి వస్తువులను కరిగించి వెండి ముద్దగా చేసి ఒక పాడు బడిన బంగ్లాలో దాచినట్లు తెలుపగా వాటిని కూడా స్వాదీనం చేసుకుని అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశ పెట్టడం జరిగింది. పైన తెలిపిన రెండు కేసులలో నిందితుడైన అంగోతు రాములు నాయక్ పై కోర్ట్ విచారణలో భాగంగా 15 మంది సాక్షులను ప్రాసిక్యూషన్ తరుపున హాజరు పెట్టారు.

విచారణ అనంతరం నిందితుడిపై నేరం ఋజువైనందున ది.03.01.2023 వ తేదీన చీఫ్ మెట్రో పాలిటన్ మేజిస్ట్రేట్ డి.సత్యవతి నిందితుడైన హైదరాబాద్ తుకారం గేటు ప్రాంతానికి చెందిన అంగోతు రాములు నాయక్ కు ఒక సంవత్సరం సాధారణ జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు.

ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి.కృష్ణ కిషోర్, సి.యమ్.ఎస్. ఇనస్పెక్టర్, ప్రస్తుత ఎస్.బి.సి.ఐ. పి. వెంకటేశ్వర్లు మరియు సి.ఎం.ఎస్. సిబ్బందిల పర్యవేక్షణలో సాక్షులను కోర్టులో విచారించారు.

కరోనా పట్ల అప్రమత్తంగా ఉండండి: డిఐ

(విన్యూస్–మచిలీపట్నం): కరోనా కొత్త వేరియంట్ హెచ్చరికల నేపథ్యంలో అందరూ అప్రమత్తంగా ఉండాలని మచిలీపట్నం డ్రగ్ ఇన్‌స్పెక్టర్ అరుణ పేర్కొన్నారు. మంగళవారం మచిలీపట్నం కెమిస్ట్స్ అండ్ డ్రగిస్ట్ అసోసియేషన్ ప్రతినిధులు డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌ను కలిసి పూల మాల వేసి, బొకే ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డిఐ మాట్లాడుతూ రానున్న కాలంలో కరోనా కేసులు వస్తాయనే అంచనాలు ఉన్న నేపథ్యంలో కెమిస్ట్స్ అండ్ డ్రగిస్ట్ అందరూ అప్రమత్తంగా ఉండాలని తగిన జాగ్రత్తలు తీసుకుంటూ ప్రజలకు మందులు విక్రయించాలని ఆమె సూచించారు. డిఐని కలిసిన వారిలో కెమిస్ట్స్ అండ్ డ్రగిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు సురేష్, మాదిరెడ్డి అంజిబాబు, పిఎల్‌వి ప్రసాద్, పి శ్రీనివాసరావు, రమణ, భట్టు, కార్యాలయ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ పిరామారావు, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

భావ ప్రకటన స్వేచ్ఛపై అదనపు ఆంక్షలు విధించలేం : సుప్రీంకోర్టు

ఢిల్లీ : భావ ప్రకటన స్వేచ్ఛపై భారత సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్లమెంటు సభ్యుల భావ ప్రకటనపై అదనపు పరిమితులు విధించలేమని స్పష్టం చేసింది. సమష్టి బాధ్యత సూత్రం వర్తింపజేసినప్పటికీ ఓ మంత్రి చేసిన వ్యాఖ్యలను ప్రభుత్వానికి ఆపాదించలేమని తెలిపింది. ఇదే సమయంలో రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(2) కింద నిర్దేశించినవి మినహా.. వారి వాక్ స్వాతంత్ర్యంపై ఎటువంటి అదనపు ఆంక్షలు విధించలేమని సుప్రీం ధర్మాసనం వెల్లడించింది. ఉత్తర్‌ప్రదేశ్‌లో కొన్నేళ్ల క్రితం జరిగిన ఓ సామూహిక అత్యాచార కేసుపై అప్పట్లో ఆ రాష్ట్ర మంత్రి చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై దాఖలైన పిటిషన్‌ను విచారించిన సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం.. 4:1 మెజారిటీతో ఈ విధమైన తీర్పు వెలువరించింది.

పౌరుల హక్కులకు విరుద్ధంగా మంత్రి చేసిన ప్రకటనను ప్రభుత్వానికి ఆపాదించలేమని పేర్కొంటూ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల ధర్మాసనం వెల్లడించింది. అయితే, నేతల విద్వేష పూరిత వ్యాఖ్యలపై మార్గదర్శకాలు జారీ చేయలేమని.. ఈ సమస్యకు పార్లమెంటు పరిష్కారం చూపాలని ధర్మాసనంలోని జస్టిస్ నాగరత్న పేర్కొన్నారు. నేతలు చేసే విద్వేషపూరిత ప్రసంగాలు రాజ్యాంగంలోని సోదర భావం, స్వేచ్ఛ, సమానత్వాన్ని దెబ్బతీస్తాయని.. సమాజంలో ప్రతి ఒక్కరి గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత మరొక పౌరుడిపై ఉందని అభిప్రాయపడ్డారు. ఆరోగ్యవంతమైన ప్రజాస్వామ్యానికి భావ ప్రకటన స్వేచ్ఛ ఎంతో ముఖ్యమని జస్టిస్ నాగరత్న స్పష్టం చేశారు. ఉత్తర్‌ప్రదేశ్ బులంద్‌షహర్ జిల్లాలో 2016 జులై నెలలో ఓ సామూహిక అత్యాచారం కేసు నమోదయ్యింది. తన భార్య, కుమార్తెపై జరిగిన ఈ దారుణ ఘటనకు సంబంధించిన కేసును దిల్లీకి బదిలీ చేయాలంటూ యూపీకి చెందిన వ్యక్తి సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. అంతేకాకుండా ఈ ఘటనను 'రాజకీయ కుట్రగా' పేర్కొంటూ అప్పట్లో మంత్రిగా ఉన్న ఆజమ్ ఖాన్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారని.. అందుకు ఆయనపై కేసు నమోదు చేయాలంటూ పిటిషన్‌లో విజ్ఞప్తి చేశారు. తొలుత దీనిని విచారించిన త్రిసభ్య ధర్మాసనం.. 2017 అక్టోబర్‌లో రాజ్యాంగ ధర్మాసనానికి సిఫార్సు చేసింది. నవంబర్ 15న ఈ కేసు విచారణ పూర్తిచేసిన జస్టిస్ బి.ఆర్.గవాయి, జస్టిస్ ఎ.ఎన్.బోపన్న, జస్టిస్ వి.రామసుబ్రహ్మణ్యం, జస్టిస్ నాగరత్నలతో కూడిన జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం.. తాజాగా తీర్పు వెలువరించింది.

V స్మార్ట్ యాడ్స్

Insurance
యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా అన్ని రకాల వాహనాలకు ఇన్సూరెన్స్ చేయించబడును. ఇన్సూరెన్స్ చేయించుకోదలచిన వారు సంప్రదించండి:
టి.సి.ఎన్ శ్రీనివాస్.
9246761404
08672-221097

LOANS
HOME LOANS
BUSINESS LOANS...
PLEASE CONTACT:
9399936609

వి స్మార్ట్ యాడ్స్ కేవలం రూ.100/-లకే స్మార్ట్ యాడ్..

సంప్రదించండి
9848667347

LOANS
పర్సనల్ లోన్స్, బిజినెస్ లోన్స్, అగ్రికల్చర్ లోన్స్, ఎడ్యుకేషన్ లోన్స్ అన్ని రకాలలోన్స్ 2 రోజుల్లో ఇప్పించబడును. వడ్డీ 50 పైసలు. 1 లక్ష నుంచి 50లక్షల వరకు ఇవ్వబడును. కావల్సిన వారు సంప్రదించండి:
7095129660

మస్కిటో డోర్స్&విండోస్
చక్రిస్
మస్కిటోడోర్స్&విండోస్... అల్యూమినియమ్ మస్కిటో డోర్స్&విండోస్ తయారు చేయబడును. మరియు రిపేర్ చేయబడును.
సంప్రదించండి:
చక్రిస్
మస్కిటోడోర్స్&విండోస్
గొడుగుపేట-మచిలీపట్నం
సెల్:9182197822
9121605277

తక్కువధరకే ప్రకటనలు
ఇల్లు/స్థలం అమ్మలన్నా, కొనాలన్నా, అద్దెకు ఇవ్వాలన్నా, ఉద్యోగం కావాలన్నా, ఉద్యోగులు కావాలన్నా తక్కువ ధరతో విన్యూస్‌లో ప్రకటన ఇచ్చి నిశ్చింతంగా ఉండండి.
మరిన్ని వివరాలకు సంప్ర:
9848667347

LOANS
BUSINESS LOANS
MORTIGAGE LOANS
CONTACT :
9491624334

అమ్మబడును
మచిలీపట్నం
శివారు రాడార్ కేంద్రం దగ్గర కళ్యాణీటౌన్‌షిప్‌లో 300గజాల ఫ్లాట్ అమ్మబడును.
కావల్సిన వారు సంప్రదించండి:
సెల్: 7032931205
సంప్రదించు వేళలు:
ఉదయం11 - 2పిఎం

ఆర్గానిక్ తేనె
సెల్: 7981850205
ఆర్గానిక్ తేనె
మచిలీపట్నంలో... ఆర్గానిక్ తేనె కోసం సంప్రదించండి:
7981850205

SRI ANJANEYA TRADERS
శ్రీ ఆంజనేయ ట్రేడర్స్
మచిలీపట్నం
ANTI PUNCTURE OIL
యాంటీ పంచర్ లిక్విడ్
మీ వాహనం ఏదైనా ఎటువంటి టైర్ అయినా
• టైర్ పంచర్ అవ్వడం • టైర్ వేడెక్కి పగిలిపోవడం • టైర్ అరిగిపోవడం
ఇలాంటి సమస్యలన్నింటికి చెక్ పెట్టండి
యస్. యస్. సిలెంట్ పంచర్ ఆయిల్
(యాంటీ పంచర్ లిక్విడ్)
BEL COMPANY Back side, Edepalli, Machilipatnam - 521001
Ph : 8555963793, 8143143422

వంట మనిషి కావలెను
మచిలీపట్నం జల్లువారితోట డీమార్టు వెనుక నలుగురు గల కుటుంబంనకు వంట మనిషి కావలెను.
(నాన్‌వెజ్)
సంప్రదించండి:
(ఉదయం10 నుంచి2గంటల)
సెల్:7032931205

శ్రీ శివరామకృష్ణ జ్యోతిష్యాలయము
శంకర మఠం ప్రక్కన, గొడుగుపేట, మచిలీపట్నం.
జాతక పరిశీలన చేసి వివాహ, ఉద్యోగ, వ్యాపార, సంతాన తదితర విషయాల్లో దోషాలకు పరిహారాలు సూచింపబడును.
వివాహ పొంతన పరిశీలింపబడును.
సుముహూర్త నిర్ణయం చేయబడును.
సంప్రదించండి :
96407 54054-91828 17435



రత్నం కంప్యూటర్స్
వేసవి ప్రత్యేక కంప్యూటర్ కోర్సులు
20సం॥ల అనుభవం గల కంప్యూటర్ శిక్షణ సంస్థ. డైరెక్టర్ చే నడపబడు సంస్థ. మావద్ద ప్రత్యేక శ్రద్ధతో కంప్యూటర్ కోర్సులు నేర్పబడును.
M.S. OFFICE
D.T.P., TALLY.ERP9.,
INTERNET - CONCEPTS
HARD WARE
ఉదయం గం॥ల నుండి రాత్రి గం॥ల వరకు పిల్లలకు ప్రత్యేక బ్యాచ్‌లు కలవు.
కంప్యూటర్ హార్డ్‌వేర్ చేయబడును. నేర్పబడును
రత్నంకంప్యూటర్స్
జవ్వారుపేట, వాణీహాస్పటల్ ఎదురుగా.మచిలీపట్నం.
సంప్రదించండి:
9885789811

మచిలీపట్నం పరిసర ప్రాంత ప్రజలకు సదవకాశం
వాటర్ సర్వీసింగ్ & ఇంజన్ ఆయిల్
(జనరల్ సర్వీస్‌తో)
కేవలం రూ. 449/-లకే
బైక్ జాబ్ కార్డు ఇవ్వబడుతుంది.
ప్రతి ఒక్కరు ఈ అవకాశమును వినియోగించుకోవలసినదిగా మనవి.
నందిని ఆటోమొబైల్
అన్నిరకముల టూవీలర్ స్పేర్ పార్ట్స్ & ఇంజన్ ఆయిల్స్ మరియు టైర్లు లభించును.
సెల్ : 7396 7396 79
నవరంగ్ ఆటో కన్సల్టెన్సీ
లక్ష్మీటాకీస్ సెంటర్, డి-మార్టు రోడ్, మచిలీపట్నం - 521 002.
సెల్ : 9848520822

రెడ్ల ప్రభుత్వాల హయాంలోనే కాపులకు అన్యాయం

-కాపు సంక్షేమ సేన రాష్ట్ర కార్యదర్శి కొట్టే

(విన్యూస్ –మచిలీపట్నం) : రెడ్ల ప్రభుత్వాల హయాంలోనే కాపులకు అన్యాయం జరిగిందని కాపు సంక్షేమ సేన రాష్ట్ర కార్యదర్శి కొట్టే వెంకట్రావు విమర్శించారు. హరిరామ జోగయ్య అక్రమ అరెస్ట్ ని ఖండిస్తూ కాపు సంక్షేమ సేన ప్రతినిధులు మచిలీపట్నం రేవతి సెంటర్ లో రంగా విగ్రహం వద్ద నిరసన తెలిపారు. రంగా విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాపు సంక్షేమ సేన రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొట్టె వెంకట్రావ్ మాట్లాడుతూ రెడ్ల ప్రభుత్వాల్లోనే కాపులకు తీరని అన్యాయం జరిగిందన్నారు. గతంలో కాపులకు ఉన్న రిజర్వేషన్లను తీసి వేసింది రెడ్ల ప్రభుత్వమే అని గత ప్రభుత్వం 5% రిజర్వేషన్లు ఇవ్వగా జగన్ రెడ్డి వచ్చాక ఆ రిజర్వేషన్లను రద్దు చేశారు అని అన్నారు. రిజర్వేషన్ల కోసం దీక్ష చేస్తున్న హరిరామ జోగయ్యను బలవంతంగా అరెస్ట్ చేశారు అని అన్నారు. మచిలీపట్నంలో తాను చేస్తున్న దీక్షని సైతం పోలీసులు భగ్నం చేశారు అన్నారు. అక్రమ అరెస్ట్ లతో కాపుల ఉద్యమాన్ని ప్రభుత్వం అడ్డుకోలేదు అని కాపుల కోటాల మంత్రులు, ఎమ్మెల్యేలు అయిన వారంతా జగన్ కి చక్క భజన చేస్తున్నారు అన్నారు. కాపుల సమస్యలకు కాపు మంత్రులు, ఎమ్మెల్యేలకు పట్టడం లేదు ఇప్పటికైనా జగన్ రెడ్డి ప్రభుత్వం కాపులకు 5% ఇవ్వాలి లేకుంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో రాధా రంగా మిత్రమండలి నాయకులు బుల్లెట్ ధర్మారావు, తదితరులు పాల్గొన్నారు.

పాక్‌ను కాటేసిన ఆఫ్ఘన్ తాలిబన్లు

ఆఫ్ఘనిస్థాన్ : అఫ్గానిస్థాన్‌లో తిష్టవేసిన సోవియట్లను తరిమేందుకు తాలిబన్లను తయారు చేశాం.. మేం చేసిన వారే అమెరికాను, నాటోను కూడా ఓడించారంటూ పాక్ నాయకులు మీసాలు మెలేశారు. ఇక తాలిబన్ మూకలు భారత్‌పై దృష్టిపెడతాయని బెదిరింపులకు తెగబడ్డారు. కానీ, వారి అంచనాలు తిరగబడ్డాయి. అదే తాలిబన్ల మద్దతుతోనే 'తెహ్రీక్ ఇ తాలిబన్లు'(పాకిస్థాన్ తాలిబన్లు) చెలరేగిపోతున్నారు. ఇప్పుడు ఏకంగా ప్రధాని షెహబాజ్ ప్రభుత్వానికి పోటీగా ఉత్తర పాకిస్థాన్‌లో టీటీపీ సమాంతర ప్రభుత్వాన్ని నెలకొల్పింది. దీనిలో వివిధ మంత్రి వర్గ శాఖలను ఏర్పాటు చేసింది. ఈ పరిణామాలు పాకిస్థాన్ సార్వభౌమత్వాన్నే సవాలు చేయడంతో పాలకులకు, సైన్యానికి కునుకు పట్టడంలేదు. మరోవైపు అఫ్గాన్ తాలిబన్లు పాక్‌పై సరిహద్దు(డ్యూరాండ్ లైన్ వద్ద)ల్లో దాడులు చేస్తున్నారు.

భూభాగాన్ని కూడా విభజించి..

పాక్ తాలిబన్లు తమదిగా చెప్పుకొంటున్న ప్రాంతాన్ని రెండు భాగాలుగా విభజించారు. వీటిల్లో గిల్గిట్, బల్టిస్థాన్, అఫ్గాన్ సరిహద్దులను కలిపి ఉత్తర ప్రావిన్స్‌గా..పాక్‌లోని పంజాబ్ ప్రావిన్స్ సరిహద్దు వరకు ఉన్న ప్రదేశాన్ని దక్షిణ ప్రావిన్స్‌గా విభజించింది. అంతేకాదు పాక్ అత్యంత కీలకమైన పంజాబ్ ప్రావిన్స్‌లోని డేరా ఘాజీ ఖాన్ ప్రాంతాన్ని కూడా తమదిగానే చెబుతోంది. "తెహ్రీక్ ఇ తాలిబన్ ఈ కొత్త నియామకాలతో మా సంస్థను వివిధ మంత్రిత్వ శాఖలుగా విభజిస్తోంది. రక్షణ, న్యాయ, సమాచార, రాజకీయ వ్యవహారాల, ఆర్థిక వ్యవహారాల, విద్యా, ఫత్వా అథారిటీ, ఇంటెలిజెన్స్, నిర్మాణ శాఖలు ఉంటాయి" అని టీటీపీ ప్రతినిధి విడుదల చేసిన ప్రకటనను 'ది ఖొరాసన్ డైరీ' ప్రచురించింది. పాకిస్థాన్‌ను ఆక్రమించి షరియా చట్టం అమలు చేయాలన్నది టీటీపీ లక్ష్యం.

ఏమిటీ టీటీపీ..?

'తెహ్రీక్ ఇ తాలిబన్ పాకిస్థాన్'ను టీటీపీగా వ్యవహరిస్తారు. దీనిని పాక్ తాలిబన్ అని కూడా అంటారు. ఇది అఫ్గాన్ తాలిబన్ తానులోని ముక్కే. 1990లో తాలిబన్లతో కలిసి సోవియట్ పై వీరు పోరాడారు. 2001 సెప్టెంబర్ 11న ట్విన్ టవర్స్‌పై దాడి తర్వాత అమెరికా ఉగ్రవేటకు పాక్ మద్దతు తెలిపింది. దీనిని పాక్‌లోని తాలిబన్ సానుభూతి పరులు వ్యతిరేకించారు. 2007లో దీనిని స్థాపించారు. ఇది అఫ్గాన్ తాలిబన్లతో కలిసి పనిచేస్తోంది. 2021లో అఫ్గాన్ నుంచి అమెరికా, నాటో బలగాలు వెళ్లిపోయాక బలపడింది. టీటీపీ అధినేత నూర్ వలీ మెహసూద్ అఫ్గాన్‌లోనే తిష్ఠవేసి తన కార్యకర్తలను నడిపిస్తున్నాడు.

అఫ్గాన్ తాలిబన్లు అడ్డం తిరిగిన వేళ..

అఫ్గానిస్థాన్‌లో అధికారం దక్కించుకొనే వరకు అక్కడి తాలిబన్లు పాకిస్థాన్ కనుసన్నల్లోనే ఉండేవారు. అమెరికా నుంచి అధికారం దక్కించుకొన్నాక.. నాటి పాక్ ఐఎస్ఐ చీఫ్ ఫయాజ్ హమీద్ కాబూల్ వెళ్లి అక్కడ ప్రభుత్వ ఏర్పాటుకు తాలిబన్లకు మార్గదర్శకత్వం చేసి మరీ వచ్చాడు. దాదాపు 18 నెలలు గడిచాక పరిస్థితులు వ్యతిరేకంగా మారాయి. దాదాపు 2,600 కిలోమీటర్ల పొడవు కలిగిన డ్యూరాండ్ లైన్ వద్ద పాక్‌తో ఉన్న సరిహద్దు వివాదంపై అఫ్గాన్ తాలిబన్లు దృష్టిపెట్టారు. తొలుత ఈ సరిహద్దులో కంచె వేద్దామని పాక్ యత్నించినా తాలిబన్లు ఆ ప్రయత్నాలను అడ్డుకొన్నారు.హొహొఖైబర్ పఖ్తూన్‌క్వాలోని పష్తూన్ ప్రాంతాలు పాక్ ఏలుబడిలోకి వెళ్ళిపోయాయని, అవి తమకే చెందుతాయని అఫ్గాన్ తాలిబన్లు వాదిస్తున్నారు.హొచమన్–స్పిన్‌బౌల్డక్ వద్ద డిసెంబర్‌లో అఫ్గాన్ తాలిబన్లు చేసిన దాడిలో ఒకరు మరణించగా.. 11 మంది గాయపడ్డారు. అదే నెలలో కాబూల్‌లోని పాక్ ఎంబసీపై కూడా దాడి జరిగింది.

పాక్‌లో భారీగా పెరిగిన దాడులు..

అఫ్గానిస్థాన్‌లో తాలిబన్లు అధికారం చేపట్టాక.. పాక్ తాలిబన్లకు బలం వచ్చేసింది. 'పాక్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పీస్ స్టడీస్' లెక్కల ప్రకారం 2020 ఆగస్టు నుంచి 2021 ఆగస్టు వరకు 165 ఉగ్రదాడులు జరిగ్గా.. 294 మంది మరణించారు. అదే 2021 ఆగస్టు నుంచి 2022 ఆగస్టు వరకు 250 ఉగ్రదాడుల్లో 433 మంది మరణించారు. అంటే అఫ్గాన్ నుంచి అమెరికా వెళ్లిపోయాక.. పాక్‌లో ఉగ్రదాడులు 50శాతం పెరిగాయి. వీటిల్లో చాలా వరకు టీటీపీ పనే. ఇక గత మూడు నెలల్లో 132 ఉగ్రదాడులు జరిగితే..వీటిల్లో 50 ఒక్క నవంబర్లోనే చోటు చేసుకొన్నాయి.

అఫ్గాన్ చేతిలో పరువుపోగొట్టుకొని..

ఉత్తర పాకిస్థాన్‌లో సమాంతర ప్రభుత్వం ఏర్పాటుతో షెహబాజ్ సర్కారు ఉలిక్కిపడింది. పౌర, సైనిక నాయకత్వాలు సోమవారం అత్యవసరంగా సమావేశమయ్యాయి. ఈ మీటింగ్ అనంతరం పాక్ హోం మంత్రి రాణా సనావుల్లా అఫ్గానిస్థాన్‌పై వివాదాస్పద ప్రకటన చేశారు. పాక్ వ్యతిరేక శక్తులకు ఆశ్రయమిస్తే.. అఫ్గానిస్థాన్‌లోకి చొచ్చుకొచ్చి మరీ దాడి చేస్తామన్నారు. ఈ ప్రకటనతో అఫ్గాన్ తాలిబన్ పాలకులు మండిపడ్డారు. 1971లో భారత్ చేతిలో ఎదురైన అవమానం ఈ సారి తమ చేతిలో ఎదురవుతుందని హెచ్చరించారు. దీంతో పాక్ పరువు పోయినంత పనైంది.

రెండో బూస్టర్‌పై ప్రభుత్వ వర్గాలు ఏమన్నాయంటే..?

ఢిల్లీ : చైనాతో సహా ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో కరోనా వ్యాప్తి చెందుతోంది. మనదేశంలో కూడా ఒమిక్రాన్, దాని ఉపరకాలు ఉనికిలో ఉన్నాయి. కానీ వాటి వల్ల తీవ్రస్థాయి వ్యాధి లక్షణాలు, ఆసుపత్రి చేరికల్లో మాత్రం పెరుగుదల లేదు. అయితే అంతర్జాతీయంగా కొవిడ్ ఇంకా భయపెడుతోన్న తరుణంలో రెండో బూస్టర్ డోసు గురించి చర్చ నడుస్తోంది. దీనిపై ప్రభుత్వ వర్గాలు స్పందించాయి. 'ప్రస్తుతానికి రెండో బూస్టర్ డోసు అవసరం లేదు. మొదట మనం దేశంలో ఇప్పటికే ప్రారంభించినహొబూస్టర్ డోసు డ్రైవ్‌ను పూర్తి చేయాలి' అని తెలిపాయి. ఇప్పటి వరకూ దేశంలో పంపిణీ చేసిన డోసుల సంఖ్య 220 కోట్లు దాటింది.

24 గంటల్లో కరోనా గణాంకాలివే..

కొత్త కేసులు: 134
రోజువారీ పాజిటివిటీ రేటు: 0.09 శాతం
క్రియాశీల కేసులు: 2,582(0.01శాతం)
రికవరీ రేటు: 98.8శాతం
మొత్తంగా పంపిణీ అయిన డోసులు: 220.11 కోట్లు

వేద వ్యాస్ బుద్ధప్రసాద్ భేటీ

(వి న్యూస్, విజయవాడ):రాష్ట్ర అసెంబ్లీ మాజీ ఉపసభాపతులు టిడిపి నాయకులు బూరగడ్డ వేదవ్యాస్ మండలి బుద్ధ ప్రసాద్ లు మంగళవారం విజయవాడలో భేటీ అయ్యారు. వేదవ్యాస్ ఇటీవల సర్జరీ చేయించుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బుద్ధ ప్రసాద్ ఆయన ను పరామర్శించేందుకు కలిశారు. అలాగే పనిలోపనిగా వీరి ఇష్టాగోష్టి రాజకీయ పరిస్థితుల మీద కూడా సాగింది. ప్రస్తుత ప్రభుత్వ పరిపాలన విధానం అలాగే పార్టీ పరంగా రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన పలు ఆందోళన కార్యక్రమాల గురించి కూడా వీరు చర్చించుకున్నారు. జిల్లా రాజకీయం పై కూడా వీరిద్దరూ కొద్ది సేపు చర్చించుకున్నారు.

విశ్వకవి హైస్కూల్లో కనువిందుగా సంక్రాంతి సంబరాలు

(వి న్యూస్ హనుమాన్ జంక్షన్): కనుమరుగవుతున్న సంస్కృతి సాంప్రదాయాలను భావితరాల సారధులైన విద్యార్థులకు గుర్తు చేసేందుకు హనుమాన్ జంక్షన్ గుడివాడ రోడ్డు లోని విశ్వకవి హైస్కూల్లో మంగళవారం సంక్రాంతి సంబరాలు కొమ్మినేని ముఖర్జీ, అనిత ఆధ్వర్యంలో కనువిందుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొమ్మల కొలువులు, కోడి పందాలు, కర్రసాము, పాల పొంగళ్ళు, భోగి మంటలు వేసి కనువిందు చేసి ఆహుతులను అలరించారు. విద్యార్థుల చేత వేయించిన వివిధ రకాల వేషధారణలు స్ఫూర్తిని కలిగించేవిధంగా ఉన్నాయి. విద్యార్థుల వేషధారణలు చూసి తల్లిదండ్రులు ఆనంద పరవస్తులయ్యారు. ఈ కార్యక్రమంలో బాపులపాడు ఎంపీపీ ఎర్రగొర్ల నగేష్, స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరమాచినేని సత్యప్రసాద్ శ్రీదేవి, నాటక రంగ డైరెక్టర్ నక్కా గాంధీ, జనసేన నాయకులు చలమలశెట్టి రమేష్ బాబు, తెలుగుదేశం పార్టీ నాయకురాలు మూల్పూరి సాయి కళ్యాణి, హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ మేనేజర్ వడ్లమాని సత్య ప్రసాద్, అన్నపూర్ణ ఏజెన్సీస్ అధినేత నూలు నరసింహారావు, నందూరి సత్య వెంకటేశ్వర శర్మ, అక్కినేని రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

శాప్ హై కోర్టు స్టాండింగ్ కౌన్సిల్ లాయర్ గా కొలుసు. రవి కిరణ్..

(వి న్యూస్ మచిలీపట్నం): స్పోర్ట్స్ అథారిటీ అఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) హై కోర్టు స్టాండింగ్ కౌన్సిల్ లాయర్ గా కొలుసు రవి కిరణ్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం జి ఓ విడుదల చేసింది. మచిలీపట్నం నకు చెందిన కొలుసు రవికిరణ్ గత కొన్నేళ్లుగా హై కోర్టులో ప్రాక్టీస్ చేస్తున్నారు. తాజాగా శాప్ స్టాండింగ్ కౌన్సిల్ లాయర్ గా అయన నియమితులైయ్యారు. మూడేళ్ళ పదవి కాలం గల ఈ స్టాండింగ్ కౌన్సిల్ గా కొలుసు రవికిరణ్ నియామకం పట్ల పలువురు న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు.

అత్యధిక పరిమాణంలో ధాన్యం సేకరించిన జిల్లా కృష్ణాజిల్లా

- జిల్లాలో ధాన్యం సేకరణలో క్షేత్రస్థాయిలో సమస్యలు పరిష్కరించాలి

- రంగుమారిన ధాన్యం కొనుగోలు ప్రారంభించాలి - మంత్రి, కలెక్టర్

(వి న్యూస్ మచిలీపట్నం):జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్ లో ధాన్యం కొనుగోలులో రైతుల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ స్పందన మీటింగ్ హాల్లో శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, సివిల్ సప్లయ్స్, రెవెన్యూ అధికారులతో మంత్రి సమావేశం నిర్వహించి ధాన్యం కొనుగోలు సమస్యలపై చర్చించి పరిష్కార చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం సేకరణలో జిల్లా యంత్రాంగం విజయవంతమైందని, గత ఏడాది ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని రెవెన్యూ, సివిల్ సప్లయ్స్ యంత్రాంగం బాధ్యతగా ఈఏడాది ప్రత్యేక శ్రద్ధతో ధాన్యం కొనుగోలు 95 శాతం విజయవంతంగా నిర్వహించారని, బాగా చేసినందులకు అభినందనలు తెలిపారు. డిసెంబర్ 22 వరకు రైతులకు చెల్లింపులు క్లియర్ చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా క్షేత్రస్థాయి సమస్యలపై దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వానికి చెడ్డపేరు తేవాలనే ఉద్దేశ్యంతో చిన్న చిన్న సమస్యలను గోబెల్స్ ప్రచారం మాదిరిగా చేస్తున్నారని, వాటిని తిప్పి కొట్టే విధంగా ఇంకా కష్టపడి రైతుల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు ప్రస్తావించిన సమస్యలపై దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వం క్వింటా రూ.2,060 మద్దతు ధర ఇస్తున్నదని, రైతు సంతోషంగా ఉన్నారని, ఇంకా ధాన్యం కొంటామని రైతుకు భరోసా కల్పించాలన్నారు. మిల్లర్లను కంట్రోల్ చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలులో ధాన్యం రవాణాకు అవసరమైన వాహనాలు అందుబాటులో ఉంచాలని, లేదా లోకల్గా అయినా ఏర్పాటు చేసుకోవాలని తహసీల్దార్ లకు సూచించారు. రంగుమారిన, పాడైన ధాన్యం కొనుగోలుకు గైడ్ లైన్స్ ఇచ్చారని, వాటి ప్రకారం కొనుగోలు ప్రారంభించాలన్నారు. తహసీల్దార్లు ప్రతి రోజు నాలుగైదు ధాన్యం కొనుగోలు కేంద్రాలు సందర్శించి సమస్యలు గుర్తించాలన్నారు. అత్యధిక పరిమాణంలో అంటే 5 లక్షలకు మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యం సేకరణ జరుగుతున్న జిల్లా కృష్ణా జిల్లా అన్నారు. రంగుమారిన ధాన్యం మరో లక్ష మెట్రిక్ టన్నుల వరకు ఉండవచ్చని అన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో రూ.436.72 కోట్ల విలువైన 2,13,944 మెట్రిక్టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, రైతులకు రూ.300 కోట్ల వరకు చెల్లించి డిసెంబర్ 22 వరకు క్లియర్ చేసినట్లు తెలిపారు. బందరు శాసన సభ్యులు పేర్ని వెంకట్రామయ్య(నాని) మాట్లాడుతూ మాండూస్ తుపానుకు రంగుమారి దెబ్బతిన్న ధాన్యం కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని, సిబ్బందితో సమావేశాలు నిర్వహించి కొనుగోలు నిబంధనలు తెలియజేయాలన్నారు. పామర్రు శాసన సభ్యులు కైలే అనీల్ కుమార్ మాట్లాడుతూ రైతుల ధాన్యానికి మద్దతు ధర కల్పించి చివరి గింజ వరకు కొనాలనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరేలా ధాన్యం కొనుగోలులో రైతుల సమస్యలు పరిష్కరించాలన్నారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చేలా దుష్ప్రచారం జరుగుతుందన్నారు. రైతులను మిల్లుల వద్దకు రమ్మంటున్నారని, ధాన్యం రవాణాకు సకాలంలో వాహనాలు అందుబాటులో లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, సమస్యలు పరిష్కరించాలన్నారు. రంగుమారిన ధాన్యం కొనుగోలుకు చర్యలు చేపట్టాలన్నారు.

అవనిగడ్డ శాసన సభ్యులు సింహాద్రి రమేష్ బాబు మాట్లాడుతూ ధాన్యం రవాణాకు వాహనాలు అందుబాటులో ఉండటం లేదని అన్నారు. ఆర్బీకేలో తేమశాతం నమోదు చేసినప్పుడు రైతుకు మెసేజ్ వెళ్లేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. అపరాజిత సింగ్, ఆర్డీఓలు ఐ.కిషోర్ బందరు, పద్మావతి–గుడివాడ, విజయకుమార్ –ఉయ్యూరు, సివిల్ సప్లయ్స్ జిల్లా మేనేజర్ శ్రీధర్, డిఎస్ఓ వి.పార్వతి, డిసిఓ వి.వి.ఫణికుమార్, ఏడీ మార్కెటింగ్ ఎల్.నిత్యానందం, జిల్లా వ్యవసాయశాఖాధికారి మనోహరరావు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

చిన్న తుమ్మిడి గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రం నకు ప్రోగ్రామ్

(వి న్యూస్ బంటుమిల్లి): బంటుమిల్లి మండలం చిన్న తుమ్మిడి గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రం నకు ప్రోగ్రామ్ లో టీడీపీ ఇంఛార్జి కాగిత కృష్ణ ప్రసాద్ టీడీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు....

కాగిత మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి అధికారం లో కి వచ్చాక ప్రజలు జీవన, విధానం పూర్తిగా దుర్భరంగా తయారయ్యింది..నిత్య అవసర సరుకులు ధరలు పెరిగి,కరెంట్ చార్జీలు భారీగా పెరగడం జరిగింది అని కాగిత అన్నారు.ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది,ఈ ప్రభుత్వం లో వున్న సమస్యలను ప్రజల నుండి అడిగి తెలుసుకొని కరపత్రం పూర్తి చేసి వారికి చెప్పడం జరిగింది. ఈ రాష్ట్రం లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావాలి మీరు అందరూ తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి నారా చంద్రబాబు నాయుడుహోని ముఖ్యమంత్రి నీ చేయ్యాలి అని కాగిత అన్నారు...ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి బోల్లా వెంకన్న ,గ్రామ సర్పంచ్ ఓరుగంటి వై వి చలం,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బొర్రా కాశీ,లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి అంగర రంగనాథ్,బడుగు వెంకటేశ్వరరావు,మైనార్టీ కార్య నిర్వహణ కార్యదర్శి ఎండీ నజీర్,భూపతి రమేష్, ఐటీడిపి నాని,సుధాకర్,మధు, శేషగిరిరావు,బాలాజీ,బొల్ల హరిబాబు,అల్లంసెట్టి నాంచర్రయ్య, పిల్లి రవిబాబు, బోల్ల శ్రీను,బి వెంకటేశ్వరరావు,కన్నబాబు,మూరాల ఫణి, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

సమాచార హక్కు చట్టం ప్రచార సమితి అమరావతి ఆధ్వర్యంలో ఎనిమిదో వారం యాచకులకు అన్న ప్రసాదం వితరణ

(వి న్యూస్ హనుమాన్ జంక్షన్): సమాచార హక్కు చట్టం ప్రచార సమితి అమరావతి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం యాచకులకు, అనాధలకు , వృద్ధులకు అన్నదాన వితరణ కార్యక్రమం జరుగుతుంది. అందులో భాగంగా మంగళవారం హనుమాన్ జంక్షన్ లో ఎనిమిదో వారం కోట ప్రకాష్ సతీమణి కోట శిరోమణి జన్మదినం సందర్భంగా జంక్షన్ నాలుగు రోడ్ల వెంబడి నిరాశ్రయులకు, యాచకులకు, అనాధలకు , వృద్ధులకి ఒక్కొకరి వద్దకు వెళ్లి అన్న ప్రసాదం ప్యాకెట్లు వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కోట సురేష్ మాట్లాడుతూ దాతల సహకారంతో ఈ అన్నదాన వితరణ కార్యక్రమం ప్రతివారం కొనసాగిస్తామని, ఇదే కాకుండా మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని, ఇంకా చేస్తామని, ఇదే నెలలో మరో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహిస్తామని, స.హ చట్టం 2005 పై గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు కాలపాల రాజేష్, పాలడుగు ప్రశాంత్, రాజా రమేష్, లావు కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

అమ్మ ఆశ్రమ నిర్వాహకులు అనిల్ కుమార్ కు సిమెంట్ బస్తాలను అందజేస్తున్న దాతలు ఆజ్మల్లా, సురేష్లు

- జేసీఎస్ అమ్మ ఆశ్రమ నిర్మాణానికి 30 సిమెంట్ బస్తాలను అందించిన దాతలు అజ్మలా,సురేష్

(వి న్యూస్ పెదకూరపాడు): నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడు లో జన చైతన్య సమితి (జెసీఎస్)ఆధ్వర్యంలో నిర్మాణం జరుగుతున్న అమ్మ (వృద్ధాప్య, అనాధ బాలల)ఆశ్రమానికి దాతలు షేక్ అజ్మల్ల 20 సిమెంట్ బస్తాలు, యల్లల చెరువు సురేష్ 10 సిమెంట్ బస్తాలను అందించి తమ దాతత్వాన్ని చాటుకున్నారని అమ్మ ఆశ్రమ నిర్వాహకులు వెలితోటి అనిల్ కుమార్ మంగళవారం తెలిపారు. పెద్ద మనసుతో అమ్మా ఆశ్రమ నిర్మాణానికి సిమెంట్ బస్తాలను దాతృత్వంతో అందించిన అజ్మల్లా ,సురేష్ లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ వృద్ధులకు అనాధ పిల్లలకు సేవలందించేందుకు ఇలాంటి మంచి కార్యక్రమాన్ని తలపెట్టిన నిర్వాహకులకు తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దారా నాగరాజు తదితరులు ఉన్నారు.

మహిళా సాధికారతకు నిలువెత్తు రూపం -సావిత్రిబాయి పూలే

(వి న్యూస్ మచిలీపట్నం): స్వర్గీయ సావిత్రిబాయి పూలే 192వ జయంతి ని పురస్కరించుకుని మచిలీపట్నం తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సదర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ చరిత్రలోనే సామాజిక విప్లవకారుడిగా, కులమతాల పేరుతో తరతరాలుగా అణచివేతకు గురైన నిమ్నజాతి ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడిన మహనీయుడు మహాత్మ జ్యోతిభాపూలే అర్ధాంగి ఆమె. భర్తకు తగ్గ భార్యగా సావిత్రి కూడా ఎన్నో ఉద్యమాల్లో పాల్గొన్నారు. భారతదేశంలో మహిళా విద్యకు పెద్దపీట వేస్తూ, ముఖ్యంగా అట్టడుగు వర్గాలకు చెందిన స్త్రీలు చదువు కొనేందుకు ఆమె పాఠశాలలు సైతం ప్రారంభించారు. ఆమె విప్లవ ప్రసంగాలు ఆనాటి మహిళల్లో ఎందరికో స్ఫూర్తిని కలిగించాయి.స్త్రీలను చైతన్య పరచటం కోసం 1852 లో 'మహిళా మండల్' పేరుతో సంఘాన్ని స్థాపించింది. 1873 లో జోతిబాతో కలిసి 'సత్యశోధక సమాజాన్ని' నెలకొల్పి మూఢనమ్మకాల పై రాజీలేని పోరాటం చేసింది. ఈ నాడు అంటే దాదాపు 193 ఏళ్ల తర్వాత ఆడపిల్లలు విద్యలో రాణిస్తున్నారంటే ఆ తల్లి చేసిన పోరాటాలు, ఆమె చేసిన త్యాగలే కారణం.హౌసావిత్రిబాయిలా అన్యాయాన్ని ఎదిరించటానికి, సమాజాన్ని మార్చటానికి ఆమె స్ఫూర్తిని నిలబెట్టే బాధ్యత కూడా మనదే, అందుకే మహిళా సాధికారతకు నిలువెత్తు రూపం –సావిత్రిబాయి పూలే–అని టిడిపి మహిళా నేతలు, టిడిపి నాయకులు పేర్కొన్నారు.

Owned by EDITOR and Publisher: PREM NATH THOKALA, 26/152, Buttaipet, Machilipatnam, Krishna Dist.,Printed at Sri Lakshmi Ofset
Printer binders, D.no : 32-26-126/13, opp BSNL Bhavan, Chuttagunta, Vijayawada-4. ph:08672 227347.,cell 9848667347 - RNI NO: APTEL/2015/65279